ఖైదీలకు ఉచిత న్యాయసేవలు

జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య

కంది సెంట్రల్ జైల్‌ను తనిఖీ చేస్తున్న కార్యదర్శి సౌజన్య

కంది, జూన్ 10 : జైల్లో శిక్ష అనుభవిస్తూ న్యాయవాదిని నియమించుకోలేని ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు అందిస్తామని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య అన్నారు. మంగళవారం కందిలోని సెంట్రల్ జైల్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జైల్‌లోని బెరక్లూ, గదులు , వంటశాలను పరిశీలించారు. జైల్‌లోని సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. కేసులను పరిష్కరించేందుకు ఉచిత న్యాయవాదులను నియమిస్తామని ఖైదీలకు తెలియజేశారు. జైల్ ఆవరణలోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించి పలు సూచనలు సలహాలు చేశారు. తనిఖీలో న్యాయవాదులు, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ లీగ్‌లో సిద్దిపేట జట్టు విజయం

పోటీల్లో గెలుపొందిన సిద్దిపేట జట్టు

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 10 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న అండర్-25 ఇంట్రా డిస్ట్రిక్ట్ లీగ్ మ్యాచ్‌లలో భాగంగా మంగళవారం కొండాపూర్ మండలం సీ కోనాపూర్‌లోని ఎంఏ క్రికెట్ మైదానంలో మెదక్ ఏ జట్టు, సిద్దిపేట బీ జట్ల మధ్య పోటీ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన సిద్దిపేట బీ జట్టు 46.3 ఓవర్లలో 209 పరుగులకు అలౌట్ అయ్యింది. సిద్దిపేట బీ జట్టులో లోహిత్‌రెడ్డి 107, ధనుష్ 30 పరుగులు చేశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన మెదక్ ఏ జట్టు కేవలం 42.1 ఓవర్లలో 172 పరుగులు చేసి అన్ని వికెట్లు కోల్పోయింది. మెదక్ ఏ జట్టులో విగ్నేష్ 49, జగదీష్ 43 పరుగులు చేశారు. దీంతో సిద్దిపేట ఏ జట్టు విజయం సాధించింది. ఈ పోటీలను ఉమ్మడి మెదక్ జిల్లా క్రికెట్ అసోసియేన్ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి పర్యవేక్షించారు.

నకిలీ ఓట్లు తొలిగించాలి

నకిలీ ఓట్లు తొలిచాలని కోరుతూ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందిస్తున్న అఖిలపక్ష నేతలు

జిన్నారం, జూన్ 10 : గడ్డపోతారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ జైత్రం నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాష్ట్ర ఎన్ని కల అధికారుల ఆదేశాల మేరకు నిర్దేశించిన మున్సిపాలిటీలోని కాజీపల్లి, మాదారం, గడ్డపోతారం, వావిలాల, లక్ష్మీపతిగూడెంలకు చెందిన 18 వార్డులకు సంబంధించి ఓటరు జాబితాలపై అభ్యంతరాలను అఖిలపక్ష నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు విజ్ఞప్తుల రూపంలో కమిషనర్‌కు అందజేశారు. పలు గ్రామాల్లో నమోదైన నకిలీ ఓట్లను తొలిగించాలని, ఇంటి కుటుంబ సభ్యుల ఆదారంగా ఓటరు లిస్టు తయారు చేయాలని కమిషనర్‌ను విజ్ఞప్తి చేశారు. వినతులపై సానుకూలంగా స్పందిస్తూ తగిన పరిష్కార చర్యలు తీసుకుంటామని కమిషనర్ అఖిలపక్ష నాయకులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, గడ్డపోతారం మాజీ సర్పంచ్‌లు ప్రకాశం చారి, అశోక్, శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణం పెంచాలి

అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 10 : జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచడానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని అడిటోరియంలో వివిధ పథకాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడారు. జాతీయ నూనె గింజల పథకం కింద సోయాబీన్ 2500 ఎకరాల్లో మొగుడంపల్లి, కోహీర్, నారాయణఖేడ్, కంగ్టి మండలాల్లో అమలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీలో తీర్మానం చేశారు. ఈ పథకాన్ని ఎఫ్‌పీవోల ద్వారా అమలు చేసేందుకు దిశా నిర్దేశం చేశారు. ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మినట్టు గుర్తిస్తే వెంటనే వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరించారు. అదనపు ఎస్పీ సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని యువతి అదృశ్యం

నస్రిన్ (ఫైల్)

జహీరాబాద్, జూన్ 10 : చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని సత్వార్ గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని ఓ యువతి అదృశ్యమైనట్టు ఎస్సై రాజేందర్‌రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నస్రిన్ (18) కొంత కాలంగా మతిస్థిమితం కోల్పోయి పిచ్చి పిచ్చిగా ప్రవర్తిస్తుందన్నారు. ఈ నెల 6న ఇంట్లో ఎవరు లేని సమయంలో బయటకు వెళ్లి తిరిగిరాలేదు. యువతీ తండ్రి ఖదీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నారాయణఖేడ్ మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ ఆహీర్ పరశురామ్ తండ్రి నారాయణ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి దవాఖానకు వెళ్లి ఆయనను పరామర్శించారు. నారాయణఖేడ్‌కు చెందిన దత్తాత్రేయ హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతున్నట్లు విషయం తెలుసుకొని దవాఖానలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. మాజీ ఎమ్మెల్యే వెంట కల్వేర్ మాజీ జ డ్పీటీ సీ నర్సింహారెడ్డి ఉన్నారు.

-నారాయణఖేడ్, జూన్ 10

జర్నలిస్టుల నిరసన

గాంధీ విగ్రహం ఎదుట నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

సంగారెడ్డి జూన్ 10 : ఆంధ్రప్రదేశ్ పోలీసులు సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్‌రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం సంగారెడ్డిలో జర్నలిస్టులు ఆందోళనకు దిగారు. జిల్లా పరిషత్ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆంధ్రప్రదేశ్‌ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆతర్వాత జర్నలిస్టు సంఘాల నాయకులు, జర్నలిస్టులు గాంధీ విగ్రహానికి వినతపత్రం అందజేసి తమ నిరసన తెలియజేశారు. అక్కడి నుంచి జిల్లా ఎస్పీ కార్యాలయం వరకు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించారు. సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాస్‌రావును విడుదల చేయాలని ఆయనపై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జర్నలిస్టు సంఘాల నాయకులు ఎస్పీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జ ర్నలిస్టు యూనియన్(టెంజూ) రాష్ట్ర అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని అరెస్టు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటిదన్నా రు. ఆంధ్రప్రదేశ్‌లో రెడ్‌బుక్ పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే కొమ్మినేని శ్రీనివాస్‌రావును విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జర్నలిస్టు సంఘాల నాయకులు పి. బాలప్రసాద్, జె. శ్రీధర్, కె.నాగరాజు, రాజేందర్‌రెడ్డి, యాదగిరి, డేవిడ్, నాగరాజుగౌడ్, ఆరిఫ్, శ్రీకాంత్, శివప్రసాద్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

The General Public is here by informed that my client Mr. YEDLAPALLI TEJA SATYA LAKSHMI PRASAD, S/o. Mr. YEDLAPALLI VENKATESWARA RAO is intending to purchase the below mentioned Schedule Property from its owners i.e.

1. Mr. VENKATA VIVEK VASIREDDY, S/o: Mr. SAMBASIVARAO VASIREDDY, aged about 38 Years, Occupation: Employee, R/o: H.No.31-7-5/1a, Sulthanabad, Near Huyndai Showroom, Tenali, Guntur, AP-522201.
2. Mrs. SURYADEVARA SWATHI, W/o. Mr. VENKATA VIVEK VASIREDDY, aged about 36 Years, Occupation: Employee, R/o: 9-90/A, Radhasala Vari Veedhi, Chebrolu, Guntur, Ap-522212. Both represented by their AGPA Holder:

Mr. KODARAPU VIJAY KRISHNA S/o. KODARAPU SHIVA PRAKASH, Aged about 44 Years, Occupation: Employee, R/o: 10-3-93/2/47, Manipuri Colony, Road No.4, Near Saibaba Temple, Lingojiguda, Saroor Nagar, Kv Rangareddy, Telangana-500035

If anybody is having any objection claim, interest, dispute for the above intended sale transaction, He/She/ They may contact the undersigned with the documentary proof substantiating his/her/their objections/claims/ details of disputes within 07 days from the date of this publication, failing which my client will proceed to complete the sale transaction with the above owner as if there are no third-party claims/objections/disputes in respect of the Schedule Property and thereafter no claims/objections/disputes will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Flat No: 1259(A), Bearing House No: 27-1/SJ/504/R2260, PTIN:1243410946, in Station No: 10, on 12th Floor having super built up area of 1673 Sq.ft along with One Car Parking Space in the residential complex "ALIENS SPACE SPATION-1" with undivided share of land admeasuring 28.79 Sq.Yds out of 82,976.89 Sq.Yds forming part of Sy No: 384, 385 & 426/A, situated at Tellapur Village, Ramachandrapuram Mandal, Sangareddy District, Telangana and bounded as follows: **NORTH:** OPEN TO SKY, **SOUTH:** OPEN TO SKY, **EAST:** CORRIDOR, **WEST:** OPEN TO SKY.

Sd/- Ravi Shankar, Law Chambers.
H.Ravi Shankar, H.Gouri Shankar,
Advocates,
Address: 4th Floor, H No: 8-2-676/1/C, Sri Ram Nagar Colony, Road No: 13, Banjara Hills, Hyderabad-500034
Mobile No: 9394003003, 9440952405.
Email: ravishankarlawchambers@gmail.com

రుద్రారంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- రెవెన్యూ సదస్సులో దరఖాస్తుల పరిశీలన
- రేషన్ దుకాణంలో పంపిణీ తనిఖీ
- ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ముఖాముఖి

రెవెన్యూ సదస్సుల దరఖాస్తుదారులతో కలెక్టర్ ముఖాముఖి

పటాన్‌చెరు రూరల్, జూన్ 10 : రుద్రారంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. మంగళవారం పటాన్‌చెరు మండలం రుద్రారం వచ్చిన కలెక్టర్ రెవెన్యూ సదస్సులో ప్రజలు ఇస్తున్న దరఖాస్తులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలతో మాట్లాడారు. భూ భారతి చట్టంతో రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ యంత్రాంగం గ్రామాలకు వచ్చి ప్రజల వద్ద దరఖాస్తులు స్వీకరిస్తున్నదన్నారు. తప్పుగా పడిన పేర్లను సరిదిద్దడంతో పాటు అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. జిల్లాలో జూన్ 20 వరకు అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తి చేస్తామన్నారు. అనంతరం గ్రామంలోని రేషన్ దుకాణంను కలెక్టర్ తనిఖీ చేసి స్టాక్ వివరాలు సేకరించారు. ప్రజలకు అందజేస్తున్న బియ్యం పరిమాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణాలకు వచ్చిన ప్రజలతో మాట్లాడారు.

రూ. లక్ష పుట్టేదెలా.?

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అనుమతులు వచ్చిన లబ్ధిదారులను కలెక్టర్ కలిశారు. గ్రామంలో ఖాళీ జాగాలో ముగ్గు వేసుకున్న లబ్ధిదారు పుర్ర లక్ష్మీ జాగాను కలెక్టర్ పరిశీలించారు. ఆమెతో మాట్లాడుతూ అనుమతులు వచ్చాయి కదా.. ఇంటి నిర్మాణం త్వర గా ప్రారంభించాలని సూచించారు. లబ్ధిదారురాలు లక్ష్మీ తన వద్ద రూ. లక్ష లేవని తెలిపింది. అప్పో, సప్పో చేసి పనులు ప్రారంభించెందుకు ప్రయత్నిస్తున్నట్లుగా చెప్పింది. కలెక్టర్ అలా కాదు నీకు మహిళా సంఘాల్లో సభ్యత్వం ఉందా ? అని లక్ష్మిని అడిగి డ్వాక్రా లోన్ రూ. లక్ష తీసుకొని ఇంటి నిర్మాణం ప్రా రంభించాలని సూచించారు. పునాది వేయగానే మొదటి విడుతగా లక్ష ప్రభుత్వం ఇస్తుందని వివరించారు. అన్ని దశల్లో పనులు పూర్తి అయితే ఐదు లక్షలు వస్తాయన్నారు. అయినను ఆ మహిళ నిర్మాణ పనులపై సంశయంతో కనిపించింది. కలెక్టర్ ఎలాంటి సందేహం లేదు ప్రభుత్వం, అధికారులు నీకు అండగా ఉంటారని ఇంటి నిర్మాణం మొదలెట్టాలని కోరుతూ లక్ష్మీకి షేక్ హ్యాండ్ ఇచ్చి ఆల్ ది చెప్పారు. కలెక్టర్ వెంట నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ దేవుజా, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీవో యాదగిరి, ఎంపీవో హరిశంకర్ గౌడ్, హౌసింగ్ ఏఈ నందిని, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మన్నెరాజు తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

బొంబాయికాలనీలో రైతు బజార్‌ని పరిశీలిస్తున్న కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి, అధికారులు

రామచంద్రాపురం,జూన్10 : అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డి అధికారులకు సూచించారు. మంగళవారం డివిజన్‌లోని బొంబాయికాలనీ, మ్యాక్‌సొసైటీ, విద్యుత్‌నగర్‌కాలనీలో అధికారులతో కలిసి ఆమె పర్యటించారు. బొంబాయికాలనీలో నిర్మాణ చివరి దశలో ఉన్న మోడల్ రైతుబజార్‌ని పరిశీలించి పార్కింగ్ ఏరియాలో గ్రిల్స్, గేట్ తదితర పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కోరారు. బొంబాయికాలనీలో నిర్మించిన కమ్యూనిటీ హాల్‌లో కిచెన్ ఏర్పాటుకు పలు సూచనలు చేయడంతో పాటు ప్రహరీ నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సూచించారు. మ్యాక్‌సొసైటీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న పార్కును సందర్శించి జరుగుతున్న పనులను పరిశీలించారు. విద్యుత్‌నగర్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కారం కోసం మ్యాన్ హోల్స్‌ని శుభ్రం చేయించాలని, అవసరం అయితే కొత్త డ్రైనేజీ పైప్‌లైన్‌లను వేసేందుకు ప్రతిపాదనలు పెట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు. ఓపెన్ డ్రైన్ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. డీజీఎం శివకృష్ణ, డీఈ దేవేందర్, ఏఈ ఫైజల్, నాయకులు నర్సింహ, వెంకట్‌రెడ్డి, సుధాకర్, దేవేంద్రాచారి, సత్యనారాయణ, అజీమ్, రమేశ్, బూన్, కాలనీవాసులు ఉన్నారు.

సురక్షిత ప్రయాణమే ఆర్టీసీ లక్ష్యం

బస్ డిపోను సందర్శించిన ఆర్ఎం విజయ్ భాస్కర్

సంగారెడ్డి : డిపో ఆవరణలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఆర్ఎం విజయ్ భాస్కర్

సంగారెడ్డి, జూన్ 10 : ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడమే ఆర్టీసీ లక్ష్యమని, ప్రయాణికులు కూడా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేసి ఆర్టీసీని కాపాడాలని రీజినల్ మేనేజర్ విజయ్‌భాస్కర్ సూచించారు. మంగళవారం స్థానిక బ స్సు డిపోను సందర్శించారు. అనంతరం డిపో ఆవరణలో మొక్కలు నాటి నీళ్లు పోశా రు. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ ఆర్టీసీ సిబ్బంది సమష్టి కృషితో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు అభివృద్ధి మూలమని తెలిపారు. డిపో మేనేజర్ ఉపేందర్, ట్రాఫిక్ మేనేజర్ సువర్ణ భాయ్, ఏఎంఎఫ్ అహ్మ ద్, వెల్ఫేర్ కమిటీ సభ్యులు రాజమణి, డ్రైవర్స్, కండక్టర్లు, గ్యారేజ్ సిబ్బంది ఉన్నారు.

ఖేడ్' ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్ఎం

నారాయణఖేడ్, జూన్ 10: నారాయణఖేడ్ ఆర్టీసీ డిపోను మంగళవారం మెదక్ రీజినల్ మేనేజర్ విజయ్ భాస్కర్ సందర్శించారు. ఈ సందర్భంగా డిపోలో పలు రికార్డులను పరిశీలించారు. డిపో నిర్వహణాతీరును స్థానిక డిపో మేనేజర్ మల్లేశయ్యను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపో ఆవరణలో పలు మొక్కలు నాటారు. మెకానికల్ ఇంజినీర్ దశరథ్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నందులాల్, డీసీ రాములు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 10 : పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ కార్యదర్శుల జాయింట్ కమిటీ రాష్ట్ర సభ్యుడు సందిల బలరాం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ గత 16 నెలలుగా గ్రామ పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను మంజూరు చేయాలని, గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలనే పలు డిమాండ్లు చేశారు. జేఏసీ నాయకులు వెంకట్ రాజు, దినేశ్, మల్లేశ్ గౌడ్, రమేశ్, మల్లిఖార్జున్, రాకేశ్, నవీన్, రవి, పవన్, శివ, రాజు నాయక్, శ్రీనివాస్, చందంపేట లక్ష్మి, స్వేత తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలే చోరీ

జహీరాబాద్, జూన్ 10 : పట్టణంలో మంగళవారం పట్టపగలే చోరీ జరిగింది. బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంకు వద్ద నుంచి ఓ సెక్యూరిటీ అఫీసర్‌ను గమనిస్తూ గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌లపై వెంట వెళ్లారు. పట్టణంలోని ఎల్ఐసీ అఫీస్‌లోకి సెక్యూరిటీ ఆఫీసర్ వెళ్లి డబ్బులను తీసుకునేందుకు వచ్చేసరికి స్కూటీ డిక్కీలో పెట్టిన రూ. 30 వేలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. జహీరాబాద్ పట్టణ పోలీసులు, బాధితుడి కథనం ప్రకారం.. కోహీర్ మండలంలోని దిగ్వాల్‌కు చెందిన రాజేందర్ కవేలిలోని ఓ కార్మాగారంలో సెక్యూరిటీ అఫీసర్. మంగళవారం ఉదయం జహీరాబాద్ పట్టణంలోని బ్యాంక్ అఫ్ బరోడకు వెళ్లి రూ. 40 వేల డబ్బులను డ్రా చేసుకున్నాడు. రూ 10 వేలు జేబులో మిగిలిన రూ. 30 వేలు తన స్కూటీ డిక్కీలో పెట్టాడు. పట్టణంలోని చిట్‌ఫండ్‌తో పాటు ఎల్ఐసీలో బీమా డబ్బులను కట్టేందుకు తన స్కూటీపై బయలు దేరాడు. ఇది గమనించిన గుర్తు తెలియని దుండగులు బైక్‌పై వెంటనే వెళ్లారు. సెక్యూరిటీ అఫీసర్ రాజేందర్ ఎల్ ఐసీ కార్యాలయంలోకి వెళ్లి డబ్బుల కోసం స్కూటీ వద్దకు వచ్చాడు. అంతలోనే గుర్తు తెలియని దుండగులు డిక్కీలో దాచిపెట్టిన రూ. 30 వేలను ఎత్తుకెళ్లారు. ఇది గమనించిన సెక్యూరిటీ అఫీసర్ డిక్కీలో డబ్బులు కనిపించకపోవడంతో ఖంగుతిన్నాడు. వెంటనే జహీరాబాద్ పట్టణ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చోరీకి పాల్పడిన ప్రాంతంలో సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాలను పరిశీలించారు. గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు స్కూటీ వద్ద నిలబడి డిక్కీలో నుంచి డబ్బులను తీసుకొని వెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాలో నమోదయ్యాయి. త్వరలో పట్టుకుంటామని జహీరాబాద్ పట్టణ ఎస్సై వినయ్‌కుమార్ పేర్కొన్నారు.

భూసేకరణ వేగవంతం చేయాలి

నిమ్జ్ ప్రాజెక్ట్ పటాన్ని పరిశీలిస్తున్న ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్

ఝరాసంగం, జూన్ 10 : నిమ్జ్ పరిధిలోని భూసేకరణను వేగవంతం చేయాలని రాష్ట్ర ఇండస్ట్రియల్ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్, ఐఎఫ్ఎస్సీ అధికారి డాక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని ఎల్గోయి, బర్దిపూర్, చీలేపల్లి గ్రామల శివారులో గల నిమ్జ్ ప్రాంతాన్ని సందర్శించారు. ఇప్పటి వరకు సేకరించిన భూమి, సేకరించాల్సిన భూముల వివరాలను అధికారులకు అడిగి తెలుసుకున్నారు. హుండాయ్ కంపెనీకి, వెమ్ టెక్నాలాజీ కంపెనీలకు కేటాయించిన భూముల వివరాలను అడిగారు. నిమ్జ్ అధికారులు ఏఏ గ్రామంలో ఎంత భూమి ఉందో, కంపెనీలకు కేటాయించిన భూమి వివరాలను వారికి వివరించారు. నిమ్జ్ ప్రాజెక్ట్‌లో గుర్తించిన భూములకు సంబంధించిన రైతులతో మాట్లాడి పూర్తిస్థాయిలో సేకరించాలన్నారు. నిమ్జ్ ప్రత్యేక కలెక్టర్ రాజు, జహీరాబాద్ ఆర్డీవో రాంరెడ్డి, నిమ్జ్ సిబ్బంది ఉన్నారు.

నెలరోజుల్లో మోడల్‌హౌస్‌ను పూర్తిచేయాలి

కంగ్టి, జూన్ 10 : నెలరోజుల్లోపు ఇందిరమ్మ ఇంటి నమూనాను కంగ్టి గ్రామంలో నిర్మించి పూర్తి చేయాలని జిల్లా హౌసింగ్ పీడీ చలపతిరావు అన్నారు. మంగళవారం కంగ్టి మండల పరిధిలోని సుక్కల్‌తీర్థ, గాంధీనగర్, జీర్గితండా తదితర గ్రామాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెలరోజుల్లోపు అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇంటి నమూనను నిర్మించాలని సూచించారు. నాణ్యతయుతంగా ఇండ్లను నిర్మించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. నాసిరకంగ ఇంటిని నిర్మిస్తే వారిపై తగు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. డీఈ తివారి, ఎంపీడీవో సత్తయ్య, ఏఈలు సత్యనారాయణ, అంకుష్, ఎంపీవో సుభాశ్ తదితరులు ఉన్నారు.

ఆస్తి తగాదాలతో దారుణ హత్య

పటాన్‌చెరు రూరల్, జూన్ 10 : ఘనపూర్‌లో సొంత పెద్దనాన్నను ఆస్తి తగాదాల కారణంగా పెట్రోల్ పోసి నిప్పు పెట్టి చంపిన కిరాతకుడి వివరాలను బీడీఎల్ సీఐ స్వామిగౌడ్ వివరించారు. పటాన్‌చెరు మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన చెర్ల రాములు (55) ఒకప్పుడు రెవెన్యూ ఉద్యోగి. మందుకు బానిసై ఉద్యోగం పోగొట్టుకున్నాడు. రాములుకు, అతడి సోదరులకు ఘనపూర్‌లో పూర్వీకుల ఇల్లు ఉంది. రాములు ప్రస్తుతం రామచంద్రాపురంలో నివసిస్తున్నాడు. ఘనపూర్‌లో ఉన్న ఇంట్లో రాములుకు ఒక పోర్షన్ ఉంది. ఆ పోర్షన్ అద్దె విషయంలో రాములుకు అతడి తమ్ముడి కుమారుడు దిలీప్ (18)తో గొడవ కొనసాగుతున్నది. తన వాటా పోర్షన్ కోసం ఈ నెల 4న గొడవ పడి మద్యం మత్తులో ఇంట్లోనే రాములు విశ్రమించాడు. రాములు వాటా కోసం గొడవచేయడంపై ఆగ్రహంతో ఉన్న దిలీప్ తన పెద్దనాన్నపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. మద్యం మత్తులో ఉన్న రాములు కాలిపోయాడు. తీవ్రంగా కాలిన గాయాలతో ఉన్న రాములును ఉస్మానియా దవాఖానలో చేర్పించారు. మంగళవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు బీడీఎల్ పోలీసులు ఏకసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

దేశ భక్తిని పెంపొందించుకోవాలి

దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల్లో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కోహీర్, జూన్ 10 : ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ అన్నారు. మండలంలోని దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 2005-06 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ అన్ని వేళల్లో దేశ హితం కోసం పాటుపడాలని సూచించారు. పూర్వ విద్యార్థుల్లో చాలా మంది ఉన్నత స్థితికి చేరడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయులు యాదగిరి, సతీశ్, రాఘవేంద్రరావు, శ్రీకాంత్‌రెడ్డి, బాబు రావు, సంగ య్య పాల్గొన్నారు.

దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

రేజింతల్‌లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన మండల ప్రజాప్రతినిధులు

జహీరాబాద్, జూన్ 5 : దశల వారీగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జహీరాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం న్యాల్‌కల్ మండలంలోని హుస్సేల్లి, న్యామతాబాద్, రాంతీర్థం, రేజింతల్ గ్రా మాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు వేసి పనులను ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ నిబంధనల మేరకు లబ్ధిదారులు ఇండ్లను నాణ్యతవంతంగా నిర్మించుకోవాలని, ఇండ్ల మంజూరు పత్రాలను అందజేశారు. కార్య